దరఖాస్తుల ఆహ్వానం

గోల్కొండ: గోల్కొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శ్రీలక్ష్మి వివరాలను వెల్లడించారు. అరబిక్, కామర్స్, కంప్యూటర్ సైన్స్, ఇంగ్లిష్, మ్యాథ్స్, ఫిజిక్స్, పొలిటికల్ సైన్స్, తెలుగు, జంతుశాస్త్రం తదితర పోస్టులకు అర్హతగల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఆమె తెలిపారు. పీహెచ్‌డీ, ఎస్‌ఈటీ, ఎస్‌ఈటీతో పాటు బోధన అనుభవం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. 24వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రిసాల బజార్‌లోని కళాశాలలో సంబంధిత కౌంటర్‌లో సమర్పించాలని ఆమె సూచించారు. 25న మౌఖిక పరీక్ష, బోధన పరీక్షలు ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామన్నారు.

ఐ.ఎస్.సదన్ రవీంద్రభారతి పాఠశాలలో పరిచయ వేదిక



సంతోష్‌నగర్: ఐ.ఎస్.సదన్ రవీంద్రభారతి పాఠశాలలో శనివారం పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీన్ కుముదవల్లి, ప్రిన్సిపాల్ పరిమళ, డీఐ దయాకర్, ఏడీఐ శ్రీనివాస్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాలలో కొత్తగా చేరిన నర్సరీ నుంచి యూకేజీ విద్యార్థులకు జరిగే కార్యక్రమాలను ప్రిన్సిపాల్ వివరించారు. ఓపెన్ క్లాసెస్, స్పెషల్ రోజుల్లో విద్యార్థులకు ఏ విధంగా విద్యను నేర్పిస్తామో వివరించారు.

మీరాలంమండిలో శాంతి కల్యాణం



చార్మినార్: బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో శుక్రవారం రాత్రి శాంతి కల్యాణం జరిగింది. కాటా రమేష్–సుచిత్ర దంపతులు ఈ కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతులకు జరిగిన ఈ శాంతి కల్యాణాన్ని భక్తులు అత్యధిక సంఖ్యలో తిలకించారు. భక్తులకు సౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

పిల్లల చదువులో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి



గన్‌ఫౌండ్రీ: ప్రస్తుత సమాజంలో రేపటి నాయకులను రూపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని రెవరెండ్ ఫాదర్ తుమ్మ ఉదయ్‌భాస్కర్ అన్నారు. శనివారం కింగ్‌కోఠిలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాలలో దీక్షా రంబ్ పేరిట పేరెంట్స్ ఇంటరాక్షన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ..తల్లిదండ్రులు వారి పిల్లల విద్యాప్రయాణంలో భాగస్వాములు అయ్యే సంస్కృతిని పెంపొందించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ ఫాదర్ ఆంథోని సగయరాజ, కరస్పాండెంట్ బాలశౌరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆశన్న

నాంపల్లి: విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని బీసీ సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి.ఆశన్న అన్నారు. కలెక్టర్ హరిచందన సూచనల మేరకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ వసతి గృహాల్లో వంట మనుషులకు ఆహార పదార్థాలు వండించే అంశం–శుచి, శుభ్రత అనే అంశంపై నాంపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆశన్న మాట్లాడుతూ..ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలతో పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. వసతి గృహాల్లో వంటలు, ఆహార పదార్థాలు వడ్డించే వంట మనుషులు వ్యక్తిగత పరిశుభ్రతతో ఉండాలన్నారు. ఎస్సీ, సంక్షేమ అధికారి ప్రవీణ్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, టి.విజయ్‌కుమార్, రిటైర్డ్ డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ ఖలీల్, ధర్మేందర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



అబిడ్స్: అఫ్జల్‌గంజ్‌లోని ప్రభుత్వ దంత వైద్య కళాశాల, ఆసుపత్రి టీఎన్జీఓస్ యూనిట్ అధ్యక్షుడిగా మహ్మద్ జాఫర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం గృహకల్పలోని టీఎన్జీఓస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు. దంత వైద్య విభాగం కార్యదర్శిగా సీహెచ్.జానయ్య, కోశాధికారిగా పి.బాల శశికాంత్, కార్యవర్గ సభ్యులుగా వై.రోహిత్, బి.నాగరాజు తదితరులు నియమితులయ్యారు.



గౌలిపురాలో అమ్మవారి శాంతి కల్యాణంలో పాల్గొన్న సరాబు ఉదయ్ భాస్కర్ గుప్తా కుటుంబసభ్యులు



పటేల్‌నగర్‌లోని రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి తొట్టెల సమర్పిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు



జియాగూడ విద్యాశ్రీ స్కూల్‌లో శ్యామ్ వెరా, సునితా శ్యామ్ వెరా

అంబరాన్నంటిన బోనాల సంబురాలు



గాజుల అలంకరణలో తూంబండ ఈదమ్మ

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శనివారం ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు చేశారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులు బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ అమ్మవార్లకు బోనాలు, పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం, ఘటాలను సమర్పించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



మెహిదీపట్నం శ్రీ చైతన్య స్కూల్‌లో..



ఆసిఫ్‌నగర్ నారాయణ పాఠశాలలో..



ఉప్పుగూడ సరస్వతీ విద్యామందిర్‌లో..



భాగ్యలక్ష్మి అమ్మవారికి బోనం తీసుకెళుతున్న లాల్‌దర్వాజా ఆలయ కమిటీ సభ్యులు



వేడుకల్లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ తదితరులు



గవర్నర్ భార్య సుధదేవ్ వర్మకు బోనం అందజేస్తున్న సాయిబాబాచారి, వీర్‌సింగ్ తదితరులు



శాంతినగర్ శ్లోకా స్కూల్‌లో ప్రిన్సిపాల్ నాగేశ్వర్ తదితరులు



ధూల్‌పేట మహంకాళి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులు



పలహారం బండి ఊరేగింపులో కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ తదితరులు

పాతబస్తీ అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

చార్మినార్: విజయవాడ ఇంద్రకీలాద్రిలోని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం తరఫున ఈఓ సీనా నాయక్ ఆధ్వర్యంలోని పాలకమండలి సభ్యులు శుక్రవారం రాత్రి పాతబస్తీలోని ప్రధాన ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఏపీ దేవాదాయ–ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈఓ సీనా నాయక్‌తో పాటు ప్రధాన అర్చకులు ఎస్. దుర్గా ప్రసాద్ తదితరుల బృందం పాతబస్తీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్, ప్రధాన ఆలయాల కమిటీ ప్రతినిధులు ఆలయ మర్యాదలతో వారికి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం పసుపు, కుంకుమ, సారే, చలివిడి, పట్టు వస్త్రాలను అందజేశారు. మధుసూదన్ యాదవ్, రాజేశ్ తివారీ, శశాంక్ తివారీ, పాటిల్ సదానంద్ యాదవ్, అనంతోజ్ హన్స్‌రాజ్, మల్యాల మధుసూదన్ యాదవ్, సతీష్‌కుమార్ ముదిరాజ్, గాజుల అంజయ్య పాల్గొన్నారు.



జగదాంబ ఆలయానికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఈఓ సీనా నాయక్ తదితరులు

బోనాలకు యథావిధిగా సాంస్కృతిక కార్యక్రమాలు

చార్మినార్: బోనాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిలిపి వేయకుండా యథావిధిగా నిర్వహించాలని కోరుతూ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఏఐఎంఐఎం పార్టీ ఓబీసీ కన్వీనర్ ఆర్. దీపేష్ రాజ్ వర్మ తెలిపారు. ఈ మేరకు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అధికారికంగా రాసి ఇచ్చిన పత్రాన్ని ఆయనకు అందజేసినట్లు తెలిపారు. అంతేకాకుండా సంబంధిత దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ఉన్నతాధికారులతో ఎంపీ అసదుద్దీన్ ఫోన్‌లో మాట్లాడారన్నారు. ఆయన ఆదేశాల మేరకు తాను మామిడి హరికృష్ణను కలిసి పరిస్థితి వివరించానని తెలిపారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.



మామిడి హరికృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న దీపేష్ రాజ్ వర్మ



లక్ష్మణ్‌కు బోనాల ఆహ్వానం అందజేస్తున్న అమర్‌సింగ్ తదితరులు



ఈటల రాజేందర్‌కు ఆహ్వానం అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

బోనాల ఉత్సవాలకు రండి

గోల్కొండ: బోనాలు తెలంగాణ ఆడపడుచుల ఆధ్యాత్మిక భావాలకు చిహ్నం అని రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల ఉత్సవాలకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ టి.అమర్‌సింగ్ శనివారం ఆయనను కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. గుడిమల్కాపూర్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాష్ తదితరులున్నారు.

ఈటల రాజేందర్‌కు..

గౌలిపురా: గౌలిపురాలోని నల్ల పోచమ్మ ఆయంలో నిర్వహించే బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆదర్ల మహేశ్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. కమిటీ ప్రతినిధులు పుప్పాల మధుసూదన్ రావు, సాయి, సుచిత, భార్గవ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

గోల్కొండ: అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శనివారం నానల్‌నగర్ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అసంపూర్తిగా ఉన్న పనుల కారణంగా ప్రజ లు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ లైన్‌లు వేయడానికి జరుగుతున్న పనుల్లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. టోలిచౌకీ, నిజాం కాలనీ తదితర ప్రాంతాలకు వరద ముంపు శాశ్వతంగా తొలగిందన్నారు. టోలిచౌకీ వద్ద జరిగిన బాక్స్ టైప్ డ్రైనేజీ పనుల కారణంగా వర్షపు నీరు రోడ్లపై నిలిచి ఉండడం లేదని ఆయన అన్నారు. నేరుగా వర్షపు నీరు నదీమ్ కాలనీలోని శాతం చెరువులోకి ప్రవహిస్తుందన్నారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్ తదితరులున్నారు.



హకీంపేట్‌లో పనులు పరిశీలిస్తున్న కౌసర్

నేడు బంగారు మైసమ్మకు బోనాలు



హన్స్ రాజ్

చార్మినార్: హరిబౌలిలోని బంగారు మైసమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాల పూజలు ఘనంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ అనంతోజ్ హన్స్ రాజ్ తెలిపారు. 20న ఉదయం నుంచి రాత్రి వరకు మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. సోమవారం అమ్మవారి ఘటాన్ని చార్మినార్ ప్రధాన వీధుల్లో సామూహిక ఊరేగింపు నిర్వహించనున్నామన్నారు. అమ్మవారి ఘటం పరిసమాప్తి ఊరేగింపులో వివిధ రకాల శకటాలతో పాటు కళాకారుల సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేయనున్నాయన్నారు.

నేడు పలహారపు బండి ఊరేగింపు



వర్కల నాగరాజు

చాంద్రాయణగుట్ట: ఉప్పుగూడ అశోక్‌నగర్‌లోని సప్తమాతృక ఆలయంలో ఆదివారం పలహారం బండి ఊరేగింపు నిర్వహించనున్నామని నిర్వాహకుడు వర్కల నాగరాజు తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని చైర్మన్ వి.శ్రీహరి పర్యవేక్షణలో ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం నుంచే మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారన్నారు. సాయంత్రం ప్రత్యేక పూజలనంతరం ఉప్పుగూడ పురవీధుల్లో పలహారపు బండి ఊరేగింపు కొనసాగుతుందని తెలిపారు.

ముస్తాబైన దర్బార్ మైసమ్మ ఆలయం



కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ ఆలయం

గోల్కొండ: కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ ఆలయం బోనాల వేడుకలకు ముస్తాబైంది. నేడు జరిగే బోనాలకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ చైర్మన్ టి.అమర్‌సింగ్ తెలిపారు. అసబ్ జాహీ రాజుల కాలం నుంచి అమ్మవారికి బోనాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. రాష్ట్ర మంత్రులు స్వయంగా ఈ బోనాల వేడుకల్లో పాల్గొంటారని ఆలయ కమిటీ చైర్మన్ టి.అమర్‌సింగ్ తెలిపారు. ఈ నెల 21న ఆలయ ప్రాంగణం వద్ద రంగం కూడా ఉంటుందని తెలిపారు.

విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే



ఉపాధ్యాయ బృందంతో ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి

గోల్కొండ: విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని మురాద్‌నగర్‌లోని రవీంద్రభారతీ పాఠశాల ప్రిన్సిపాల్ టి.రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం పాఠశాలలో ఉపాధ్యాయుల కోసం శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఉపాధ్యాయులకు క్లాస్ రూమ్ మేనేజ్‌మెంట్ ఎంతో కీలకమని అన్నారు. అదే విధంగా విద్యార్థుల అలవాట్లను కూడా ఒక దారిలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంటుందన్నారు. ప్రీప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు తమ టీచర్లను రోల్ మాడల్స్‌గా భావిస్తారని ఆమె అన్నారు. కార్యక్రమంలో రవీంద్రభారతీ మెహిదీపట్నం జోన్ ప్రియామనీష్ తదితరులున్నారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న మనోజ్ పాటిల్ తదితరులు

గన్‌ఫౌండ్రీ: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ప్రముఖ వక్త డాక్టర్ మనోజ్ ఏ పాటిల్ సూచించారు. శనివారం గన్‌ఫౌండ్రీలోని స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐ రంగంలో వస్తున్న మార్పులు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏఐ రంగం పరిశ్రమలతో పాటు విద్యారంగాన్ని కూడా పునర్‌నిర్మిస్తుందని పేర్కొన్నారు. కళాశాల కార్యదర్శి కె.కృష్ణారావు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బీఎల్.రాజు, ప్రొఫెసర్ ఎ.వినయ్‌బాబు, సత్యప్రసాద్ లంకా, వైవిఎస్. సాయిప్రగతి, డాక్టర్ బీవీ.రమణమూర్తి పాల్గొన్నారు.

'కేటీఆర్ దిగజారుడు వ్యాఖ్యలు మానుకోవాలి'



గౌరి సతీష్

అబిడ్స్: మాజీ మంత్రి కేటీఆర్ మతిభ్రమించి సీఎం రేవంత్‌రెడ్డిపై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో మాట్లాడుతూ..తొమ్మిదేళ్ల పాటు రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల పాలు చేసి దివాల తీయించిన కేటీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. గల్లీ లీడర్‌గా కేటీఆర్ ప్రకటనలు చేస్తున్నారని ప్రజలు గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చి ఛీ కొట్టినా కేటీఆర్ ప్రవర్తనలో మార్పు రావడం లేదన్నారు. కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలు కవితనే సమర్థించడం లేదన్నారు. కవిత సమర్థించనప్పుడు ప్రజలు కేటీఆర్‌ను ఎలా సమర్థిస్తారని ఆయన ప్రశ్నించారు.

మొహర్రం, ఆషూర్‌ఖానాలపై ఫొటో ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న నవాబ్ మీర్ ఎహతేరాం అలీఖాన్

చార్మినార్: సాలార్‌జంగ్ మ్యూజియంలో మొహర్రంతో పాటు నగరంలోని ఆషూర్‌ఖానాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ఎగ్జిబిషన్‌ను నవాబ్ మీర్ ఎహతేరామ్ అలీఖాన్, నవాబ్ మీర్ కాసిమ్ అలీఖాన్ శనివారం ప్రారంభించారు. బీజేపీ తెలంగాణ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి మీర్ ఫిరసత్ అలీ బక్రీ, క్యూరేటర్లు ఘనశ్యామ్ కుసుమ్, ఆర్.బి నాయక్ కలిసి పాల్గొన్న ఈ ఫొటో ఎగ్జిబిషన్ హైదరాబాద్‌లోని ఆషూర్‌ఖానాల పవిత్రత, కళాత్మక వారసత్వాన్ని ఉత్తేజకరమైన చిత్రాలు, సంక్లిష్టమైన వాస్తు శిల్పం ద్వారా ఏర్పాటుచేసిన చిత్రాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. ఈ ప్రత్యేక ఎగ్జిబిషన్ ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు సాలార్జంగ్ మ్యూజియంలోని వెస్ట్రన్ బ్లాక్ కొనసాగుతుందన్నారు.

వన మహోత్సవం



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అబిడ్స్: గన్‌ఫౌండ్రీలోని రోజరి కాన్వెంట్ హైస్కూల్‌లో వన మహోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో మొక్కలు నాటి పర్యావరణంపై విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారిణి కల్యాణి, రోజరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ జోస్మిన్, సుపీరియర్ సిస్టర్ బిందు, సెంటిలన్స్ ప్రధానోపాధ్యాయులు సిస్టర్ విమల ఈ వనమహోత్సవ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్, కోళ్ల ప్రదీప్‌రాజ్

అఫ్జల్‌గంజ్: ఈ నెల 20, 21 తేదీల్లో గోషామహల్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బేగంబజార్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కోళ్ల ప్రదీప్‌రాజ్, నాయకులు టంపు శర్మ, విష్ణువర్ధన్, రమాలాల్ యాదవ్, కార్తీక్‌కుమార్, అజయ్ కమ్లేకర్ తదితరులు పాల్గొన్నారు.